క్లుప్తంగా

మధ్యాహ్న భోజనం పరిశీలన



తొర్రూరు: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బీవీ రావు, మున్సిపల్ ఏఈ రంజిత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దేవేందర్ పాల్గొన్నారు.

రంజాన్ కిట్ల పంపిణీ



కేసముద్రం: మండల కేంద్రంలో ఖాజాహఫీజు న్నీసాబేగం, హమీద్ దంపతులు పేదముస్లిం కుటుంబాలకు శనివారం రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఖాజమొహీనుద్దిన్ స్మారకార్థ కంగా అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమం లో ఆశామ్, మున్వర్, షబ్బీర్, నవాజ్ పాల్గొన్నారు.

'108'లో ప్రసవం

తొర్రూరు రూరల్: మండలంలోని పెద్దమంగ్యా తండాకు చెందిన ఆంగోతు అంజలి అనే గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో వెంటనే 108 వాహనానికి సమాచారం అందించారు. వాహనంలో వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా నొప్పులు ఎక్కువకావడంతో వైద్య సిబ్బంది ఉదయ్,రమేష్‌లు మార్గ మధ్య లోనే గర్భిణికి ప్రసవం చేశారు. తల్లీబిడ్డలు సురక్షితంగా ఉన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి



కురవి: సీరోలు మండలం తాళ్ల సంకీస శివారు వస్రాం తండా జీపీలో శతాధిక వృద్ధురాలు కర్నావత్ ధాని(109) శనివారం మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ పరామర్శించారు.

ప్రశాంతంగా మ్యాథ్స్ పరీక్ష



చిన్నగూడూరు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి మ్యాథ్స్ పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగాయి. పరీక్షకు 156 మంది విద్యార్థులు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ లక్ష్మయ్య తెలిపారు.

డోర్నకల్: పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. శనివారం మండల కేంద్రంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో మ్యాథ్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. తహసీల్దార్ స్వాతిబిందు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

రూ.51వేల విరాళం అందజేత



కురవి: మండల కేంద్రంలో యాదవ కులస్తుల ఆరాధ్యదైవం గంగమ్మ తల్లి గుడి నిర్మాణానికి కురవి కాంగ్రెస్ నాయకుడు వద్దుల మహేంద ర్‌రెడ్డి శనివారం రూ.51వేల విరాళం అందజే శారు. వీరభద్రం, మహేష్, రాము, ఉమేష్, వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

బాబోయ్ ఎండలు..





ఎండలో గొడుగులతో ప్రజలు

ఎండలు మండిపోతున్నాయి ప్రయాణికులు, పాదాచారులు ఉదయం 10గంటలు దాటితే బయటకు వెళ్లేందుకు వెనకడుగు వేస్తున్నారు. ఏదో అత్యవసరం అయితే తప్ప జనం బయ టకు రావడం లేదు. పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష ముగిశాక తమ తమ ఇళ్లకు చేరేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. పాదాచారులు ఎండ తీవ్రతను తట్టు కోలేక చెట్టు నీడను వెతుక్కుని సేదదీరుతు న్నారు. శనివారం మధ్యాహ్నం జిల్లా కేంద్రం లో సమయంలో ఎండ తీవ్రత 40 డిగ్రీలకు పైగా నమోదైంది.

- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, మహబూబాబాద్

వైకుంఠధామానికి మోక్షమెప్పుడో?

- అసౌకర్యాల నడుమ దహన సంస్కారాలు

కురవి: మండల కేంద్రంలో వైకుంఠధామం నిర్మాణం పూర్తి చేసి ఏడాదిన్నర కావస్తున్నా నేటికి ప్రారంభానికి నోచుకోలేదు. వైకుంఠధామంలో నిర్మించిన ప్లాట్‌ఫాంలో దహన సంస్కారాలు చేయ నీయకపోవడంతో నేలమీదనే దహన సంస్కారాలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. వైకుంఠధామం ప్రారంభానికి మోక్షం లభించకపోవడంతో అంత్యక్రి యలు అవస్థల నడుమ నిర్వహించాల్సిన దుస్థితి దాపురించింది. కురవి, సీరోలు మండలాల్లో 48 గ్రామ పంచాయతీలున్నాయి. ప్రతీ ఊరిలో వైకుంఠ ధామాలు నిర్మించారు. ఒక్కో వైకుంఠధామానికి రూ.12.60లక్షలు మంజూరు చేసినా నిర్మాణం పూర్తి చేసుకున్న ఒక్కోదానికి రూ.11.50లక్షలు చెల్లిం చారు. బిల్లులు ఎత్తుకున్నప్పటికీ చాలా గ్రామాల్లో అంతిమ సంస్కారాలకు నోచుకోవడంలేదు. కురవి గ్రామంలో నిర్మించిన దాంట్లో అంత్యక్రియలకు అవకాశం కల్పించకపోవడంతో నేలమీద నిర్వహి స్తున్నారు. వర్షాలు వచ్చిన సమయంలో అంత్యక్రి యలు చేయడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కో వాల్సి వస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధి కారులు స్పందించి వైకుంఠధామాల్లోని ప్లాట్‌ఫాం లో అంత్యక్రియలు చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



ప్రారంభానికి నోచుకోని కురవిలోని వైకుంఠధామం



అంత్యక్రియలకు ఏర్పాట్లు

నిర్మించింది ఎందుకు?



మండలంలో అన్ని గ్రామాల్లో వైకుంఠధామా లు నిర్మించి పూర్తి చేశారు. చాలా గ్రామాల్లో అంత్యక్రి యలు జరగడంలేదు. కురవిలో ప్లాట్‌ఫాంలో దహన సంస్కారాలు చేయనీయడంలేదు. నేలమీద చేయాల్సిన పరిస్థితి ఉంది. దహన సంస్కారాలు చేయ నీయకుండా ఉంటే ఎందుకు నిర్మించారు. వెంటనే అధికారులు చర్య తీసుకోవాలి.

- కర్నం రాజన్న, సీపీఐ మండల కార్యదర్శి

చర్యలు తీసుకుంటాం..

కురవిలోని వైకుంఠధామాన్ని పూర్తిగా నిర్మిం చాం. అందులో అంత్యక్రియలు జరగడంలేదని తెలిసింది. వెంటనే అందులో అంత్యక్రియలు జరిగేలా చర్యలు తీసుకుంటాం.

- శ్రీనివాస్, పీఆర్‌ఏఈ

అక్రమంగా మట్టి తవ్వకాలు

డోర్నకల్: మండలంలోని కస్నాతండా గ్రామపం చాయతీ పరిధిలోని తక్కెళ్లకుంటలో శనివారం కొం తమంది అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టారు. తక్కెళ్లకుంటలో పొక్లెయినర్ వాహనంతో తవ్వకాలు జరిపి ట్రాక్టర్లతో మట్టిని తరలించి విక్రయిస్తున్నా రనే సమాచారం మేరకు విలేకరులు కుంట వద్దకు వెళ్లారు. విలేకరులు వస్తున్నారనే సమాచారం తెలుసుకున్న వ్యక్తులు పొక్లెయినర్‌తో పాటు ట్రాక్ట ర్లను అక్కడి నుంచి తరలించారు. అప్పటికే భారీగా మట్టిని తవ్వడంతో కుంటలో పెద్ద గోతులు ఏర్ప డ్డాయి. కుంటలో గతంలోనూ అక్రమంగా మట్టి తవ్వకాలు జరపడంతో పెద్ద గుంతలు ఏర్పడ్డాయి.



మట్టి తవ్వకంతో ఏర్పడిన గుంత

లక్షలు వెచ్చించారు.. లక్షణంగా వదిలేశారు

- శిథిలావస్థకు చేరిన బీసీ బాలికల వసతి గృహం
- పశువుల కొట్టంగా మారిన భవనం

గార్ల: గార్లలోని తహసీల్దార్ కార్యాలయం సమీపం లో 20ఏళ్ల క్రితం నూతనంగా బీసీ బాలికల వస తిగృహం భవనం నిర్మించారు. వసతిగృహం ఊరి చివర ఉందని, రాత్రి సమయంలో భయమేస్తుం దని నాడు బాలికలు ఈవసతిగృహంలో ఉండలే మని అధికారులకు మొరపెట్టుకున్నారు. దీంతో గ్రామ పంచాయతీ కార్యాలయం ఖాళీగా ఉండటం తో బీసీ బాలికల వసతిగృహాన్ని అందులోకి మార్చారు. నాటి నుంచి ఊరి చివర ఉన్న కొత్త వస తిగృహం నిరుపయోగంగా ఉండటంతో, గ్రామస్తు లు పశువులు, గేదెలను మేతకు వదులుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి బీసీ బాలికల వసతిగృహం భవనానికి మరమ్మతులు చేపట్టి ఏదైనా ప్రభుత్వ కార్యాలయానికి వినియోగిం చుకోవాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.



శిథిలావస్థలో ఉన్న బీసీ బాలికల వసతిగృహం భవనం

మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

మరిపెడ: మున్సిపాలిటీల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీలో 8వ వార్డులో ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతనంగా నిర్మించిన కార్యాలయం నుంచి 365 జాతీయ రహ దారి వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పను లను పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డితో కలిసి నవీన్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమం లో ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు నారెడ్డి సుద ర్శన్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ బాలకృష్ణ, కౌన్సిలర్ కిషన్ నాయక్, నగేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న నవీన్

ఊరూరా బలగం సినిమా ప్రదర్శన

కేసముద్రం: ఇనుగుర్తి మండలంలోని కోమ టిపల్లి గ్రామంలో సర్పంచ్ నీలం యాకన్న ఆధ్వర్యంలో బలగం సినిమాను శనివారం ప్రదర్శించారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్ర దాయాలను ప్రజలకు చూపేందుకు గ్రామంలో సినిమాను ప్రదర్శించినట్లు తెలిపారు. తాళ్లపూసల పల్లిలో సర్పంచ్ విజితరవీందర్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో, అర్పనపల్లి గ్రామంలో సర్పంచ్ గంధసిరి స్వరూప సోమన్న దంపతుల ఆధ్వర్యంలో బలగం సినిమా ప్రదర్శించారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి



మాట్లాడుతున్న జగ్గన్న

నెల్లికుదురు సెంటర్: కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సం ఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ములుకూరి జగ్గన్న డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ (ఎం ఎల్) ప్రజాపంథా కార్యాలయంలో శనివారం సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. యాసంగి పంటలు అమ్మకానికి వచ్చాయని ప్రభుత్వం కొనుగోలు కేం ద్రాలను ప్రారంభించాలన్నారు. రైతాంగ సమస్య ను పరిష్కరించి, గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జంపాల మల్లేష్, జానకీరాము లు, మౌలానా, తదితరులు పాల్గొన్నారు.

'దళితబంధు' అర్హులకు అందించాలి



మాట్లాడుతున్న భాస్కర్

తొర్రూరు: దళితబంధు పథకాన్ని అర్హులైన మాల లకు అందించాలని మాల మహానాడు పొలిట్‌బ్యూ రో సభ్యుడు భాస్కర్, జిల్లా అధ్యక్షుడు గుర్రాల లింగయ్య కోరారు. శనివారం డివిజన్ కేంద్రంలో మాలమహానాడు డివిజన్ కమిటీ సమావేశం నిర్వ హించారు. డివిజన్ అధ్యక్షుడు చిట్టిమళ్ల మహేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈనెల 11న నెల్లికుదురు మండల కేంద్రంలో మాలల ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నా మని, దానికి సామాజికవర్గ ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చెదల యాకాంతం, అనపర్తి వీరన్న, యనమల అంజయ్య, గొడిశాల నవీన్, రాకేష్, వెంకన్న, ప్రవీణ్, బన్నీలు పాల్గొన్నారు.

మోదీ రాకను నిరసిస్తూ సీపీఐ ఆందోళన

కురవి: రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి నయా పైసా సహాయం చేయకుండా పీఎం నరేంద్ర మోదీ తెలంగాణ గడ్డపై ఏ ముఖం పెట్టుకుని వస్తాడని, రావడం ఎందుకని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి విమర్శించారు. మండల కేంద్రం లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజన హామీలను పీఎం మోదీ విస్మరించారని తెలిపారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, గిరిజన యూనివర్శిటీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలకు నయాపైసా ఇవ్వలేదని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, రాజన్న, బుర్ర సమ్మయ్య, వెంకన్న, రమేష్, ఉప్ప లయ్య పాల్గొన్నారు.

నెల్లికుదురు సెంటర్: విభజన చట్టంలో పొందుపర్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. విభజన హామీలను అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్ర పర్యటనకు వస్తున్న ప్రధాని మోదీ గోబ్యాక్ అంటూ సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నల్లబ్యాడ్జీలతో శనివారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో పాండురంగాచారి, కుమా ర్, నవీన్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో నాయకులు నల్లబ్యాడ్జీలను ధరించి ఆందోళన నిర్వహించారు. మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సహాయ కార్యదర్శి మంద భాస్కర్, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు అశోక్‌స్టాలిన్, కాసుసాయిచరణ్, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం: ప్రజాపంథా ఆధ్వర్యంలో బయ్యారం లో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమం లో జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, పార్టీ డివిజన్ కార్యదర్శి జగ్గన్న, సంయుక్త మండల కార్యదర్శి సూర్యం, రవి పాల్గొన్నారు.

గార్ల: ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ రాకను నిరసిస్తూ గార్లలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సీపీఐ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యు లు కట్టెబోయిన శ్రీనివాసరావు, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, కృష్ణమూర్తి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



నెల్లికుదురు సెంటర్: నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు



కురవి: నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న నాయకులు



బయ్యారంలో నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజాపంథా నాయకులు



గార్ల: నిరసన తెలుపుతున్న నాయకులు

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

పెద్దవంగర: ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు వడ్డెకొత్తపల్లి, కొరిపల్లి, చిన్నవంగర గ్రామా ల్లోల చేపట్టే ఆత్మీయ సమ్మేళనాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన చైర్మన్ రామ చంద్రయ్య శర్మ, నాయకులు నెహ్రూనాయక్, ముత్తినేని శ్రీనివాస్, వెంకన్న, సంజయ్, సుదీర్, సర్పంచ్ ధరావత్ భీమా నాయక్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ శ్రేణులు తరలిరావాలి

డోర్నకల్: ఈనెల 10న గొల్లచర్లలో జరిగే బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి పార్టీ శ్రేణులు భారీ సం ఖ్యలో తరలిరావాలని పార్టీ మండల అధ్యక్షులు నున్నా రమణ కోరారు. మండలంలోని గొల్లచర్ల గ్రామంలో సాయి ఫంక్షన్ హాలులో ఆత్మీయ సమ్మే ళనం నిర్వహించనున్న సందర్భంగా నున్నా రమణ మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కత్తెర సాల విద్యాసాగర్, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి బిక్షం రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వీరన్న, సర్పంచ్ సమ్మిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



పెద్దవంగర: మాట్లాడుతున్న ఐలయ్య

ప్లాంట్ నిర్మాణం నిలిపివేయాలి



ఎమ్మెల్యేను కలిసిన గ్రామస్తులు

చిన్నగూడూరు: డోర్నకల్ మండలం తోడేళ్లగూడెం గ్రామ శివారులో మిర్చి ఆయిల్ ప్లాంట్ నిర్మాణ పనులను నిలిపివేయాలని సర్పంచ్ పగడాల అం జయ్య కోరారు. శనివారం మండలంలోని ఉగ్గంప ల్లిలో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను గ్రామస్తులు కలిశారు. ఆయిల్ ప్లాంట్ నిర్మాణంతో గ్రామస్తు లకు ఎదురయ్యే సమస్యలను వివరించినట్లు తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందిం చి మిర్చి ఆయిల్ ప్లాంటును మరో ప్రదేశంలో ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీను, గ్రామస్తులు, నాయకులు ఉన్నారు.

క్రైం కార్నర్..

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల సీజ్

నెల్లికుదురు: అక్రమంగా ఇసుక తరలిస్తున్న 7 ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్సై క్రాంతికి రణ్ తెలిపారు. శనివారం విలేకరులతో ఎస్సై మాట్లాడుతూ.. మండలంలోని బ్రాహ్మణకొత్తప ల్లి గ్రామ శివారులో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా బ్రాహ్మణకొత్తపల్లి శివారు ఆకేరు వాగులోంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తు 7ట్రాక్టర్లు పట్టుబడినట్లు తెలిపారు. పట్టుకున్న ఇసుక ట్రాక్ట ర్లను సీజ్ చేసి కేసు నమోదు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఉరి వేసుకుని యువకుడి మృతి

మహబూబాబాద్ రూరల్: అనారోగ్య కారణాల తో మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీపురం గ్రామానికి చెందిన ఎం.సంతోష్ (21) అనే యువకుడు ఉరి వేసుకుని మృతిచెం దాడని రూరల్ ఎస్సై రాంచరణ్ శనివారం తెలిపారు. మృతుడి తల్లి సరోజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అతడి మృతదేహాన్ని పోస్ట్ మార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించామని పేర్కొన్నారు.

ఫర్నిచర్ వాహనం అడ్డగింత

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలోని అక్షర చిట్‌ఫం డ్స్ ఫర్నిచర్‌ను వాహనంలో శనివారం రాత్రి తర లిస్తుండగా చిట్‌ఫండ్స్ ఖాతాదారులు అడ్డుకు న్నారు. ఖాతాదారులు 100డయల్ చేయగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఫర్నిచర్ తరలిస్తున్న వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలిం చారు. తమకు చిట్‌ఫండ్స్ నుంచి డబ్బులు రావాలని డబ్బులు చెల్లించకుండా రాత్రికి రాత్రే ఫర్నిచర్ తీసుకెళ్తున్నారని బాధితులు తెలిపారు. ఈ విషయమై బాధితులు మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

వరకట్న వేధింపులపై కేసు నమోదు

గార్ల: అదనపు కట్నం తీసుకురావాలంటూ భర్త, అత్తమామలు, ఆడబిడ్డల వేధింపులు తాళలేక ఓ వివాహిత ఫిర్యాదు మేరకు ఆరుగురిపై వరకట్నం వేధింపుల కేసు నమోదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు. వివరాలిలావున్నాయి. గార్ల మండలం పెద్దకిష్టాపురం గ్రామానికి చెందిన బానోత్ చందనతో ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం గురువాయిగూడెం తండాకు చెందిన బానోత్ వీరన్నతో 4ఏళ్ల క్రితం వివాహం జరిగింది. 3ఏళ్లపాటు వీరి కాపురం సజావుగానే సాగింది. వీరికి ఒక పాప సంతానం. పెళ్లి సమయంలో వీర న్నకు కట్నకానుకలు అన్ని అప్పగించారు. అయినా ఇంకా అదనపు కట్నం తేవాలంటూ భర్త, అత్తమా మలు, ఆడబిడ్డలు మానసికంగా వేదిస్తుండటంతో పుట్టింటికి వచ్చిన చందన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు భర్త, అత్తమామలు, ఆడబిడ్డలపై వరకట్నం వేధిపుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

సంక్షిప్త సమాచారం

నాయకుల అరెస్టు సరికాదు

మహబూబాబాద్ అర్బన్: ప్రధాని మోదీ హైద రాబాద్‌కు పర్యటనకు వస్తున్న తరుణంలో హైద రాబాద్‌లోని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులను అక్ర మంగా అరెస్టు చేయడం సరికాదని పార్టీ విద్యార్థి విభాగ జిల్లా కోఆర్డినేటర్ మాలోత్ సురేష్‌బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకుడు సురేష్‌బాబు మాట్లాడుతూ.. రాజ్యాం గం ఇచ్చిన హక్కును కాలరాస్తున్నారని, అరెస్టు చేసిన నాయకులను బేషరతుగా విడుదల చేయా లన్నారు. కార్యక్రమంలో దేవ్‌సింగ్, శరత్, రాజేం దర్, చరణ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామగ్రామాన నిర్వహించాలి

మహబూబాబాద్ అర్బన్: ఈనెల 11వ తేదీన మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా గ్రామగ్రామాన నిర్వహించాలని మా అసోసియేషన్ బొడ్డుపల్లి ఉపేంద్రం శనివారం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సం జీవ రావు, రామకృష్ణ, సుధాకర్, యుగేందర్, శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

కేసముద్రం: మండల కేంద్రంలోని శివారు బడితం డాకు చెందిన గుగులోతు మంజ్యా, భుక్యా అమ్మి ఇటీవల మృతిచెందారు. ఈమేరకు శనివారం బాధిత కుటుంబాలను సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్యగౌడ్ బియ్యం అందజే శారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ దామరకొండ ప్రవీణ్‌కుమార్, బానోతు బాలునాయక్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

మరిపెడ రూరల్: హైదరాబాద్ వ్యవసాయ సహ కార సంఘం అసోసియేషన్ లిమిటెడ్ (హాకా) చైర్మన్‌గా మండలానికి చెందిన మచ్చా శ్రీనివాస్ ఇటీవల ఎన్నికయ్యాడు. శ్రీనివాస్ రాక సందర్భం గా నేడు మరిపెడ లక్ష్మారెడ్డి గార్డెన్స్‌లో తలపెట్టిన ఆత్మీయ అభినందన సన్మాన సభను విజయవం తం చేయాలని బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్య క్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

శంకుస్థాపన

తొర్రూరు రూరల్: మండలంలోని మడిపెల్లి గ్రామంలో పునఃప్రతిష్ఠించనున్న బొడ్రాయి, ముత్యాలమ్మ, కట్టమైసమ్మ గ్రామ దేవతలకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ రామసహాయం కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరి సహాయ, సహకారాలతో గ్రామంలో గ్రామదేవత లను పునఃప్రతిష్ఠించనున్నట్లు చెప్పారు. కార్యక్ర మంలో ఎంపీపీ తూర్పాటి అంజయ్య, సర్పంచ్ వెల్పుల అంజలీ, ఉప సర్పంచ్ రామలింగం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మోదీ సభకు తరలిన నాయకులు

పెద్దవంగర/మహబూబాబాద్ రూరల్: మోదీ భారీ బహిరంగా సభకు బీజేపీ నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుధాకర్, నవీన్‌కుమార్, నాయకులు రాములు గౌడ్, సోమయ్య, రవి, ఆనంద్ పాల్గొన్నారు.


ప్రజాపంథాలో చేరిక

బయ్యారం: కాంగ్రెస్ అనుబంధ సోషల్ మీడియా విభాగం మండల కన్వీనర్ కొలిపాక రవి శనివారం ప్రజాపంథా పార్టీలో చేరారు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, డివిజన్ కార్యదర్శి జగ్గన్న రవికి పార్టీ కండువా కప్పారు. సూర్యం, లచ్చయ్య, శ్రీను, ధనుంజయ పాల్గొన్నారు.

రేపు నిరసన దీక్ష

బయ్యారం: విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10న జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న నిరసన దీక్షను జయప్రదం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌వీ. ప్రసాదరావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు హనుమంతప్రసాద్, రాంప్రసాద్, శ్రీనివాసరావు, వెంకట్‌రెడ్డి, కన్నయ్య, సత్తిరెడ్డి, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి గంగాభవాని జాతర



మరిపెడ రూరల్: మరిపెడ మండలం తానంచర్ల శివారు పాలేరు నది వాగు ఒడ్డున స్వయంభుగా వెలసిన గంగాభ వాని అమ్మవారు ఎంతో ప్రసి ద్ధి. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా ఇక్కడి జాతర పూర్వం నుంచి ఎంతో ప్రసిద్ధి గావించటంతో ఉమ్మడి జిల్లాలైన వరంగల్, నల్గొండ, ఖమ్మం నుంచి వేలాది మంది భక్తులు హాజరై తమ భక్తిని చాటు కుంటారు. ఈనెల 9నుంచి 11వరకు మూడు రోజులు జరిగే ఈ గ్రామ దేవత జాతరకు వివిధ వాహనాలు, ఎండ్ల బండ్లపై భక్తులు వచ్చి కోరికలు తీర్చుకొని వెళ్తారు. అన్ని హంగులతో ఆలయాన్ని ముస్తాబు చేశారు.